# నీటినిల్వలోని ప్రణాళికల తయారీ, దశలపై అవగాహన శిక్షణా నమూనా

సహకారం : - వాసన్

వాసన్

వాటర్‌షెడ్ సపోర్ట్ సర్వీసెస్ అండ్ యాక్టివిటీస్ నెట్‌వర్క్

12-13-452, వీధి నెం.1, తార్నాక, సికింద్రాబాదు- 500 017

ఫోన్: 27015 295/27015296

వాసన్ 2

# నీటినిల్వలోని కార్యక్రమంలోని ప్రణాళికల తయారీ, దశలపై అవగాహన

**ఉద్దేశ్యం:** సభ్యులు నీటినిల్వ కార్యక్రమంలో ప్రణాళిక అవసరం, ప్రణాళిక తయారు చేయటంలో దశలు, ప్రణాళికల ఆమోదంలో వి.ఓ పాత్ర, బాధ్యతల గురించి తెలుసుకుంటారు.

**సెషన్ - 1**

**విషయం: పరిచయ కార్యక్రమం**

**ఉద్దేశం:** సభ్యులు ఒకరి గురించి ఇంకొకరు తెలుసుకుంటారు

**పద్ధతి:** సభ్యులు వారి పేర్లు, వి.ఓ.తో వారి హోదా గురించి చెప్పటం ద్వారా పరిచయాలు చేసుకుంటారు.

**సమయం: 30 నిమిషాలు**

**వివరణ:** సభ్యులను వారి పేరు, వి.ఓ పేరు, ఊరి పేరు చెప్పమనటం, వి.ఓ.లో వారి పాత్ర ఏమిటని అడగాలి. అందరూ పరిచయం చేసుకున్న తరువాత ఫెసిలిటేటర్ తమ పేర్లు చెప్పి ఎక్కడి నుండి వచ్చారు, ఎందుకోసం వచ్చారు, రెండు రోజులలో ఏ విషయంపై చర్చించబోతున్నారో వివరణ ఇవ్వాలి.

**సెషన్ - 2**

**విషయం:** నీటినిల్వలోని సంస్థాగత ఏర్పాట్లు, నిధుల కేటాయింపు

**ఉద్దేశం:** సభ్యులు జలజీవని, నీటినిల్వ కార్యక్రమంలోని సంస్థాగత ఏర్పాట్ల గురించి, కార్యక్రమంలో నిధులు ఏ విధంగా కేటాయించబడినవి అన్న విషయాలపై అవగాహన పెంపొందించుకుంటారు.

**పద్ధతి:** బ్రెయిన్‌స్టార్మింగ్, లెక్చర్, పెద్దగ్రూపుచర్చ

**కావలసిన వస్తువులు:** నిధుల కేటాయింపుపై బొమ్మల కార్డులు, చార్టు, సంస్థాగత ఏర్పాట్ల కార్డులు చార్టు, మార్కర్స్

**సమయం: గంటన్నర**

**వివరణ:** ఫెసిలిటేటర్ ముందుగా సభ్యులను నీటినిల్వ గురించి ఏమి తెలుసు, అందులో ఎవరెవరు ఉంటారు అని ఈ కింది కీలకప్రశ్నల ద్వారా అడిగి తెలుసుకోవాలి.

1 నీటినిల్వ అంటే ఏమిటి?

2 నీటినిల్వ కార్యక్రమం ఎందుకు ఎవరుంటారు?

**సంస్థాగత ఏర్పాట్లు బొమ్మల కార్డులు**

గ్రామం వి.ఓ., పి.ఐ.ఏ., కార్యకర్త

పి.ఐ.ఏ. ఆఫీసు, మండలం ఎండిటి ఆఫీసు

జిల్లా డిడబ్ల్యుఏంఏ కార్యకర్త

రాష్ట్రం, ఆర్‌డి ఆఫీసు, ఎపిఆర్‌ఎల్‌పి జలజీవని విభాగం

బొమ్మ కార్డులు సెట్ -2

ఎన్‌ఆర్‌ఏం - బొమ్మ - 15లక్షలు

జీవనోపాధుల బొమ్మ, ఉత్పాదకత ఉపయోగాలు - 9లక్షలు

వాసన్ *3*

పిఐఏ నిర్వహణ ఖర్చులు, పరిపాలన - ఎండిటి , డబ్ల్యుడిటి జీతాలు

శిక్షణలు - 1.5
సంఘటిత ఖర్చులు - 1.5
వచ్చిన సమాధానాలను బోర్డుపై గానీ చార్టుపైన కాని రాయాలి. ఆ తరువాత బొమ్మల కార్డులను ఒకదాని తర్వాత ఇంకొకటి పెట్టి గ్రామస్థాయిలో, మండల, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఉన్న సంస్థలు ఏవి వాటి పాత్ర ఏమిటి అన్నది వివరించాలి. ఆ తరువాత మిగిలిన బొమ్మల కార్డులతో నిధులు ఏ విధంగా పంపిణీ అవుతాయో దేనికి ఎంత ఖర్చు పెట్టాలో వివరణ ఇవ్వాలి. ఆ తరువాత సభ్యులను ఈ కింది ప్రశ్నలు అడగాలి.

1 నీటినిల్వ కార్యక్రమంలో ఏమేమి సంస్థలు పని చేస్తాయి?
2 మొత్తం నీటినిల్వ నిధి ఎంత?
3 దేనికోసం నిధిని ఎంత, ఎవరు ఖర్చుపెట్టాలి?

**సెషన్ -3**
**విషయం:** ప్రణాళిక అవసరం
**ఉద్దేశం:** సభ్యులు నీటినిల్వలో ప్రణాళిక అవసరం గురించి తెలుసుకుంటారు
**పద్ధతి:** ఆట, వివరణ
**కావలసిన వస్తువులు:** ఇటుకలు / పెద్ద కర్ర ముక్కలు / రాళ్ళు
**సమయం: గంటన్నర**
**వివరణ:** సభ్యుల సంఖ్యను బట్టి పది నుండి 12 మంది చొప్పున గ్రూపులుగా చెయ్యాలి. ఒక అర కిలో మీటరు పొడవు నేలను కొలుచుకుని రెండు చివరలతో రెండు అడ్డ గీతలను గీయాలి. ఎన్ని గ్రూపులుంటే అన్ని పొడవులు కొలుచుకోవాలి. వారికి 10 ఇటుకల చొప్పున 5 ఇచ్చి కింది సూచనలు ఇవ్వాలి.

- ఈ చివరి నుండి ఆచివరి వరకు ఇటుకలతో వారధి వెయ్యాలి
- ఈ పక్కన ఉన్న సభ్యులందరూ ఆ ఇటుకలపైన వరుసగా నేలమీద కాలు పెట్టకుండా నిలబడి వారధిని పూర్తి చెయ్యాలి
- ఒకసారి ముందుకు వెళ్ళిన సభ్యులు వెనకకు రాకూడదు
- ఇటుకలు తక్కువ అయినా సరే వారధి పూర్తి కావాలి
- అన్ని గ్రూపులు ఒకేసారి మొదలుపెట్టాలి
- ఎవరు ఎంత సమయం తీసుకున్నారో నోట్ చేసుకోవాలి
- ఆట పూర్తయిన తరువాత ఎవరు ఎక్కువ సమయం తీసుకున్నారో లేక చెయ్యిలేకపోయారో వారి నుండి ఈ కింది ప్రశ్నలను అడగటం మొదలుపెట్టాలి.
- ఎందుకు మీకు ఎక్కువ / తక్కువ సమయం పట్టింది
- పని మొదలుపెట్టే ముందు ఏమైనా ఆలోచించారా ప్లాన్ చేశారా, అది ఉపయోగపడిందా?
- వారు చెప్పిన సమాధానాలను చార్టుపై రాసి ఈ కింది విధంగా వివరణ ఇవ్వాలి.

ఇక్కడ ఇటుకలు, మనుషులు ఎట్లా అయితే ఒక పనిని పూర్తి చేసేందుకు వనరుల కేటాయించడం జరిగిందో అదేవిధంగా వాటర్‌షెడ్‌లో కొంతడబ్బు, కొంతమంది మనుష్యులను, శిక్షణకు కేటాయించడం జరిగింది. నీటినిల్వ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చెయ్యాలంటే అందులో ఉద్దేశాలను సాధించాలంటే ఒక ప్రణాళిక అవసరం

ఎంతైనా ఉంది. ప్రణాళిక తయారు చేయటం వరకే కాదు అది అమలు జరిగేటట్లు చూసే బాధ్యత వి.ఓలది, ప్రజలది.

**సెషన్ - 4**

**విషయం:** ప్రణాళిక తయారీలో దశలు / అంశాలు

**ఉద్దేశం:** సభ్యులు ప్రణాళిక తయారు చేయుటలోని అంశాలు, స్టెప్స్/ దశలు గురించి తెలుసుకుంటారు

**పద్ధతి:** జంబుల్‌గేమ్, లెక్చర్, చిన్న గ్రూపుచర్చ

**సమయం: 2 గంటలు**

**కావలసిన వస్తువులు:** జంబుల్‌గేమ్‌కు ఉపయోగించే బొమ్మల కార్డులు చార్టులు, పెన్నులు, సెల్లోటేప్

ముందుగా సభ్యులను మూడు చిన్న గ్రూపులుగా చేసి ప్రతి గ్రూపునకు ఒక సెట్ కార్డు ఇచ్చి వాటిని చూసి బొమ్మల ద్వారా పోల్చుకుని ఒక వరుసక్రమంలో పెట్టమని చెప్పాలి. ఆ తరువాత గ్రూపు ఏవిధంగా, ఏ అంశం తరువాత ఏ అంశం పేర్చారో చెప్పమనాలి, ఎందుకు అదేవిధంగా పేర్చాలో అడిగి తెలుసుకుని చార్టు ద్వారా ఈ కింది వివరణను ఇవ్వాలి.

1 ప్రణాళికలు ఐదు రకాలు

2 ప్రజలను సంఘటిత ప్రణాళిక

3 గ్రామ భౌతిక అవసరాల ప్రణాళిక

4 జీవనోపాధుల రివాల్వింగ్ ఫండ్ ప్రణాళిక

5 శక్తి సామర్థ్యాల ప్రణాళిక

అ) సహజ వనరుల ప్రణాళికలు

ఆ) జీవనోపాధుల ప్రణాళికలు

సహజ వనరుల ప్రణాళికలను గ్రామంలో ఉన్న రైతులతో కూర్చుని తయారు చేయ్యాలి.

సహజ వనరుల ప్రణాళికలో ముఖ్యంగా ఈ కింది దశలు ఉంటాయి.

- ప్రజలను గుర్తించడం
- వనరులను గుర్తించడం
- సబ్ నీటినిల్వలను గుర్తించడం
- ప్రొబేషన్ దశకు సబ్ నీటినిల్వను ఎంపిక చేయటం
- గుర్తించిన పేదలను సంఘటిత పర్చటం
- అప్పటికే వున్న స్వయం సహాయక బృందాలను పటిష్టపరిచి సమాఖ్య ఏర్పాటు చేయడం
- వినియోగదారుల బృందాల ఏర్పాటు
- వినియోగదారుల బృందాలలో వనరులను అర్థం చేసుకోవడం
- సమస్యలు - అవకాశాలు గుర్తించడం, సభ్యుల భూమి పరంగా
- పనులు - ఏమిటి అన్నది నిర్ణయించి అమలు గురించి చర్చించటం
- వినియోగం, పంపిణీ, నిర్వహణపై నిర్ణయం
- చేసుకునే పని - కాల వ్యవధిపై నిర్ణయం
- బడ్జెట్‌పై నిర్ణయం

- ఈ పనుల అమలులో ఎవరు ఏమి చేస్తారు, పాత్రలు, బాధ్యతలను నిర్ణయించడం

**సెషన్ - 5**

**విషయం:** ప్రణాళిక తయారీ

**ఉద్దేశం:** సభ్యులు జీవనోపాధులంటే ఏమిటి, నీటినిల్వ కార్యక్రమ నిధుల ఉపయోగంలో జీవనోపాధుల ప్రణాళిక తయారు చేయుటలో దశల గురించి తెలుసుకుంటారు

**పద్ధతి:** ఆట, ఇంటరాక్టివ్ లెక్చర్

**కావలసిన వస్తువులు:** బొమ్మల సిప్స్, బొమ్మల చార్టు, చార్టులు, మార్కర్స్, మాట్రిక్స్ చార్ట్

**సమయం: 1గంట**

**వివరణ:** సభ్యులందరినీ గుండ్రంగా నిలబడమని చెప్పాలి. వివిధ జీవనోపాధులు, ఇతర పనుల బొమ్మల కార్డులను మధ్యలో వేసి ఒక్కొక్కరిని ఒక్కొక్కటి తీసుకొమ్మని చెప్పాలి. అందరినీ కూర్చోమని ఒక్కొక్కరికి ఏమి కార్డు వచ్చింది అంది జీవనోపాధికి ఉపయోగపడేదా కాదా అని అడిగి బోర్డుపై / చార్టుపైన గాని రాయాలి. ఆ తరువాత జీవనోపాధుల బొమ్మల చార్టును చూపిస్తూ జీవనోపాధులంటూ ఏమిటో వివరణ ఇవ్వాలి.

**'బతకటానికి చేసే పనులన్నీ జీవనోపాధులే"**

తరువాత మ్యాట్రిక్స్ చార్టును బోర్డుపై అతికించాలి. ముందుగా అందులో ఉన్న అంశాలు ఏమిటి అనేవి చదివి వినిపించాలి తరువాత సభ్యులలో ఒకరిని ఈ కింది ప్రశ్నలు అడుగుతూ మ్యాట్రిక్స్‌తో వచ్చిన సమాచారాన్ని నింపాలి.

1 సభ్యురాలి పేరు
2 గ్రూపు పేరు
3 ఇప్పటివరకు సంఘంలో ఆమె పొదుపు
4 ఈ సంవత్సరంలో చేపట్టాలనుకున్న కార్యక్రమం
5 కావలసిన పెట్టుబడి
6 తను ఎంత పెట్టుబడి స్వయంగా పెట్టుకోగలదు
7 సంఘం నుండి కావలసిన అప్పు
8 ఆదాయం అంచనా - సమయం, ఎంత ఆదాయం రావచ్చు
9 చెల్లించే వాయిదాల సంఖ్య
10 కిస్తు మొత్తం

**మ్యాట్రిక్స్ నమూనా**

| క్రమ సంఖ్య | పేరు | గ్రూపు పేరు | సంఘంలో పొదుపు | చేపట్టాలనుకున్న కార్యక్రమం | కావల్సిన పెట్టుబడి | స్వయం పెట్టుబడి | వివి నుండి కావల్సిన | ఆదాయం అంచనా | చెల్లించే వాయిదాల సంఖ్య | కిస్తు మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|

పై మ్యాట్రిక్స్‌లోని ఇద్దరు ముగ్గురి నుండి సమాచారం తీసుకుని జీవనోపాధుల ప్రణాళిక ఈ విధంగా తయారవుతుందని చెప్పాలి. ఈ ప్రణాళిక డబ్ల్యుడిటిలుకానీ / కోఆర్డినేటర్‌లు కాని సంఘంలో సభ్యురాలితో

కూర్చుని తయారు చేస్తారని చెప్పాలి.

**సెషన్ - 6**

**విషయం:** నీటినిల్వ ప్రణాళికలలో ప్రాధాన్యతలు

**ఉద్దేశ్యం:** ప్రణాళికల ఆమోదం చేసేటప్పుడు వాటికి ప్రాధాన్యత ఇవ్వాలి అన్నది తెలుసుకుంటారు. మంజూరు చేసేటప్పుడు గమనించవలసిన అంశాలను తెలుసుకుంటారు.

**పద్ధతి:** సిడిఆట, చిన్న గ్రూపుతో మ్యాట్రిక్స్ విశ్లేషణ

**సమయం: 2 గంటలు**

**కావలసిన వస్తువులు :** సిడి సెట్, డమ్మీ, మ్యాట్రిక్స్‌లు చార్టులు, మార్కర్స్

**వివరణ:** సభ్యులను మూడు గ్రూపులుగా చేసి సిడి సెట్‌లను వారికి ఒక్కొక్క సెట్ ఇవ్వాలి. కింది సూచనలు ఇవ్వాలి.

**సూచనలు:**

1 సిడిలకు ఇరువైపుల బొమ్మలు బొరుసు ఉన్నాయి

2 వాటిని చూసి వాటిపై చర్చించి దేనికి ప్రాధాన్యత ఇవ్వాలి అన్నది నిర్ణయించుకోవాలి

3 నిర్ణయించిన అంశాలను చార్టుపై రాయాలి.

సభ్యుల నుండి ప్రజెంటేషన్స్ తీసుకుని ఎందుకు వాటికి ప్రాధాన్యత ఇవ్వాలి అన్నది చర్చ జరపాలి. క్రోడీకరించి వివరణ ఇవ్వాలి. తరువాత సభ్యులను మూడు గ్రూపులుగా చేసి ప్రతి గ్రూపుకు డమ్మీ మ్యాట్రిక్స్ ఇచ్చి వారితో ఎవరికి మంజూరు చేస్తారు నిర్ణయించమని చెప్పాలి. 30 నిమిషాల తరువాత ఎవరికి ఇద్దామనుకున్నారు, ఎందుకని మిగిలిన వారికి ఇవ్వదల్చుకోలేదని అడిగి వచ్చిన విషయాలను క్రోడీకరించి వివరణను ఇచ్చి సెషన్‌ను ముగించాలి.

డమ్మీ ఫార్మెట్స్

**సెషన్ ముగించే ముందు కీలక ప్రశ్నలు**

1 ప్రణాళిక ఎందుకు

2 ప్రణాళిక ఏ అంశాలపై తయారు చేస్తాం

3 జీవనోపాధులు ఏవి?

4 ప్రణాళికలో ప్రాధాన్యతలు దేనికి ఇవ్వాలి

## సెషన్ - 7

**విషయం: నీటినిల్వ అమలులో వివిధ గ్రూపులు, సంస్థల భాగస్వామ్యం**

**సమయం:**

**పద్ధతి:** చిన్న గ్రూపుచర్చ / రోల్‌ప్లే / పేపరు, రాయి, కత్తెర ఆట

**వివరణ:** శిక్షణార్థులందరిని మూడు గ్రూపులుగా విభజించి ఒక్కొక్క గ్రూపుకు ఒక్కొక్క మొగులుకిందపల్లి కేస్‌స్టడీ కాపీలను ఇచ్చి అందులోని విషయాలను తెలియచేయాలి, తర్వాత అందులో విన్న విషయాలపై చర్చించమని చెప్పాలి. గ్రూపు చర్చలలో ఎవరో ఒకరు పర్యవేక్షించాలి.

**కీలక ప్రశ్నలు:**

1 ఆ కథలో ఏం జరిగింది? ఎలా జరిగింది?

2 ఎలా చేస్తే బాగుంటుంది?

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**

1 కేస్‌స్టడీలో వచ్చిన విషయాలను వివిధ శాఖలు గ్రూపులకు డివైడ్ చేయాలి.

2 కేస్ స్టడీ ద్వారానే బాధ్యతలు, సంస్థలు / గ్రూపులు భాగస్వామ్యంతోపాటే విఓ ప్రాముఖ్యతను గూర్చి తెలియజేయాలి.

3 భాగస్వామ్యం అంటే ఏమిటి? బాధ్యతలు తెలియజేయడానికి రీడింగ్ మెటీరియల్ పెట్టాలి, ఉపన్యాసపద్దతిలో చెప్పాలి?

**ఆట వివరణ:**

సభ్యులను రెండు గ్రూపులుగా విభజించాలి. రెండింటికి వేర్వేరు పేర్లు పెట్టి ఆట వివరాలు సభ్యులకు తెలియచేయాలి. చేతి గుర్తుని పేపరుగా, పిడికిలిని రాయిగా, వేళ్లతో కత్తెర గుర్తులు చూపించాలి. రెండు గ్రూపుల వాళ్లు విడివిడిగా వెళ్లి ఏ గుర్తు చూపించాలో నిర్ణయించుకుని వారు ముందు నిలబడిన చోట వరుస క్రమంలో ఎదురెదురుగా నిలబడాలి. ఫెసిలిటేటర్ రెండు గ్రూపులు సిద్దంగా ఉన్నారా అని అడిగా 'రెడీ' చెప్పాలి. అప్పుడు రెండు గ్రూపుల వాళ్లు నిర్ణయించుకున్న గుర్తులు అందరు కలిసి ఒకేసారి చూపించాలి.

**భాగస్వామ్యం ఎందుకు**

**భాగస్వామ్యం వుంటే లాభాలు ఏమిటి?**

## భాగస్వామ్యం అంటే

- తమది అన్న భావన ఏర్పడుతుంది
- పనుల నాణ్యత బాగుంటుంది
- ఖర్చు తగ్గుతుంది
- సకాలంలో పూర్తి అవుతాయి
- నిర్వహణ, మరమ్మత్తులు సక్రమంగా జరుగుతాయి

## గమనించిన విషయం: (ఫెసిలిటేటర్)

1 ఒక గ్రూపు కత్తెర, ఒక గ్రూపు రాయి గుర్తులు చూపిస్తే మార్కులు రాయి గుర్తు చూపించిన గ్రూపుకి ఇవ్వాలి.

2 ఒక గ్రూపు రాయి గుర్తు, ఒక గ్రూపు పేపరు గుర్తు చూపిస్తే 'పేపరు గుర్తు' చూపించిన గ్రూపుకి మార్కులు ఇవ్వాలి.

అలా 4,5 రౌండ్లు ఆడిన తర్వాత ఒక గ్రూపు నెగ్గడం, ఒక గ్రూపు ఓడిపోవడం జరుగుతుంది. అప్పుడు ఫెసిలిటేటరు అందర్ని కూర్చోపెట్టి ముందుగా ఓడిపోయిన గ్రూపు నుండి రివ్యూ ప్రారంభించాలి.

- గ్రూపు ఎందుకు ఓటమి పాలయ్యింది?
- మీ మధ్య సహకారం అందరికీ అందినదా లేదా?
- ప్రణాళిక చేసుకున్నారా లేదా?
- సభ్యులందరికి అవకాశం ఇచ్చారా లేదా?
- గెలిచిన గ్రూపు సభ్యులను మీరు గెలవడానికి కారణాలు ఏంటి అని రివ్యూ చేయాలి?

- - -